ప్రభుశతకము

13707

శ్రీసద్గురు అయినపర్తి వేంకటసుబ్రాయమహాత్మనేనమః

ప్రభుశతకము



శ్రీసద్గురు అయినపర్తి వేంకటసుబ్బారావుమహాత్ములు.

రచయిత:

కాపీరైటు] మద్దూరి పాపారావు. [రిజిస్టర్డు

శ్రీసద్గురుమూర్తయేనమః

గురుభక్తి ప్రబోధకమను

ప్రభు శతకము.

ఇది

శింగవరకాపురస్తులు

మద్దూరి పాపారావుగారిచే

రచింపబడి

శ్రీ సద్గురు అయినపర్తి వేంకటసుబ్బారావు

మహాత్ములవారి జన్మదినోత్సవ సందర్భమున

వృష సంవత్సర చైత్రశుద్ధ షష్ఠికి

కానుకగా సమర్పింపబడినది.

1941

రాజమహేంద్రవరమున

పిళ్ళారిశెట్టి ప్రకాశరావు అండ్ బ్రదర్సువారి

శ్రీరామముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

పీఠిక.

శ్రీగురుభక్తపరాయణ సోదర సోదరీమణులారా!

ఈప్రభుశతక మనునది శ్రీసద్గురు అయినపత్రి వేంకట సుబ్బారావు మహాత్ములవారియందు గల గాఢభక్తి విశేషంబున గురువుల కరుణారసప్రభావమున వ్రాసితిని.

చిన్నప్పటినుండియు నిట్టివారలను చూచిన నెన్నడును భ్రాంతిచెందని నాకే కారణంబుననో మాగ్రామ సమీపములో రామచంద్రపురము గురువుగా రేతెంచిరని తెలిసి, నా యంతట నాకే దర్శించవలెనని యూహ తోచి పోయి చూచితిని. ప్రథమవీక్షణములతోనే గురువుగారు నా హృదయ పీఠమున నధిష్ఠించిరి. నామనం బంతటినుండియు శ్రీగురువుగారియందు లగ్నమగుటజూడ నాకే ఆశ్చర్యము కలుగుచున్నది.

అప్పటి నుండియు శ్రీగురువుగారివలన అనేక లీలలు కనుగొంటిని గాని వాటిని గ్రంథవిస్తరణభీతిచేతనున్నూ అశక్తుడనగుటచేతనున్నూ వ్రాయజాలనందులకు భక్తులు క్షమింతురుగాత. గురువుకంటె నితర దైవతములు యెవ్వరునూ లేరు. ఈ శతకము వ్రాయుటకు శ్రీగురువుగారి అనుగ్రహమేగాని నాప్రజ్ఞ యిసుమంతయు లేదు.

"జగమెరిగిన బ్రాహ్మణునకు జందెమేల" అనునట్లు వీరి అనంతలీలలు లోకమునకు వెలుపనక్కరలేకయే విశదమగుచున్నవి. కేవలము రాధాకృష్ణుల భక్తులేగాక, కృష్ణుని స్వాధీనమందుంచుకొని భక్తిని ప్రబోధించి భక్తికంటెను భూతదయకంటెను ప్రాముఖ్యతగలది వేరొకటిలేదని చాటుచుండిన వీరివిషయములు తెలిసికొనుట అవాఙ్మానసగోచరము. మానవాతీతమగు శక్తిమహత్త్వముగల ఈమూర్తిని సేవించియు ప్రబోధంబులు వినియు యిహాపరంబులు నొందుదురని కోరుచున్నాను.

వీరిభక్తివలలో చిక్కినభక్తులు వివిధప్రదేశములలో లెక్కకు మిక్కిలిగనున్నారు. వీరియందుగల భక్తిచే వీ యుత్పల చంపక పూల నీమహాత్ముని బూజించెడి భాగ్య మిచ్చినందులకు అల్పజ్ఞుడనగు నే నెంతయో ధన్యుడను. సద్గురుపాదపూజారంభమున కిదియే మొదటి కుసుమము. రసగ్రహణపారీణులగు పండితు లిందలి రసంబును గ్రహించి నీరసంబుల మన్నింతురుగాక యని గురుచరణమును స్మరించుచు ప్రార్థించుచున్నాను.

శింగవరం
26—4—40

ఇట్లు భక్తవిధేయుడు,
గురుచరణారవింద సేవకుడు
మద్దూరి పాపారావు.

INTRODUCTION.

It gives me immense pleasure to enjoy this exclusive privilege of writing this introduction. It was by sheer accident, I dare say, by the wanton act of Providence that I chanced to meet Gurudev Sri Ayanaparti Venkata Subba Rao Mahatma at Polamur, on 22-1-'41. I happend to see the wife of my dear old friend Dr. Kothapalli Butchayya Sarma. She has been ailing for the last two months from Anasarea. Anamiea, and heart failures. I was solely immersed in my own doemestic troubles. I could not comply with the repeated requests of my old friend. I made it a point to examine the said lady at any cost on 22-1-'41. When I was told that in her very acute condition a Great Mahatma could give her immense relief at a time when such a condition baffled all medical aid close at hand I was much astonished, Ever since the devotion of the said couple increased manifold and they have become the ardent disciples of the said Gurudev Sri Radhakrishna Swami alias Sri Ayanaparti Venkata Subba Rao Mahatma.

In the course of my examination the said fact was laid bare and I was very inquisitive to see this great soul. With the kind help of my friend Dr. Sarma I could see this Great person just before dusk residing in a small adjoining house belonging to the village Karanam, surrounded by many of his devotees. A thin emaciated middle aged person with flowing

beard was then reclining in an easy chair with folded hands round his right knee. I took him at first for an ordinary Yogi, but latter on I found him out to be blind in both eyes. He very kindly enquired into my antecedents and my replie seemed to please him much. His dress was very simple. His loose amber coloured clothes completely enveloped him expecting his deshaveled hair and his beaming forehead.

Every word that emanated from his mouth seemed to me full of love and full of inostentatious simplicity. There was also Haranath Puja being performed with all Zeal and frenzy by Sri Babajeeammagaru in the adjoining room. I could not help sitting there for some time after receiving the Thirtham and Prasadam. I finally took leave of all and in particular Sri Radha Krishna Swami. I could not refuse the hospitality of my friend Dr. Sarma that night and on the very next morning, I wanted to take another glimpse of Gurudev and my friend helped me. This time I was extremely lucky, since Gurudev finished his morning prayers then, and offered his Prasadam andTirtham to me at that unusual hour to my great delight and fortune. Afterwards I was permitted to attend to my daily duty at Athili. But I must do something to the wife of my friend and so I had to go back again with necessary injections to relieve the suffering of the ailing invalid. After seeing the patient Sri Gurudev was brought to the same house and I had full three hours conversation with him. Then I found him to be a very great Mahapurusha. In short he seems to

be a great Yogi enjoying the full fellow-ship with God. His original restless soul which was tossing in this world of turmoil and suffering seems to have soared high above those regions so as to rest in God for ever. In this land of tears and sorrow our great Guru seems to have mastered by degrees within a very short time all the four Yogas-"Buddhi" by self control, "Karma" by disinterested service, "Bhakti" by self forgetting love and finally he attained the greatest of all ascents, the Jeeva yoga. This mystical knowledge of the unity of all things in God was finally mastered by him to perfection.

This is the present stage where Gurudev seems to taste continually the eternal life by holding communion with God, and by having him in and close to him perpetually to do service to mankind showing his masterly Universal love, Universal Brotherhood and unflinching devotion to mankind.

I have heard many Bhaktas calling him as an Avatara, of Sri Radha-Krishna Lord chaitanya, and Sri Pagal Kusama Haranath. In fact he himself unassumingly professes that he was only an ardent devotee of Lord Sri Radha-Krishna. And his conception is that the mere utterance of the said magic name as many times as possible by any mortal irrespective of caste or creed with unflinching devotion brings on salvation to that individual.

beard was then reclining in an easy chair with folded hands round his right knee. I took him at first for an ordinary Yogi, but latter on I found him out to be blind in both eyes. He very kindly enquired into my antecedents and my replie seemed to please him much. His dress was very simple. His loose amber coloured clothes completely enveloped him expecting his deshaveled hair and his beaming forehead.

Every word that emanated from his mouth seemed to me full of love and full of inostentatious simplicity. There was also Haranath Puja being performed with all Zeal and frenzy by Sri Babajeeammagaru in the adjoining room. I could not help sitting there for some time after receiving the Thirtham and Prasadam. I finally took leave of all and in particular Sri Radha Krishna Swami. I could not refuse the hospitality of my friend Dr. Sarma that night and on the very next morning, I wanted to take another glimpse of Gurudev and my friend helped me. This time I was extremely lucky, since Gurudev finished his morning prayers then, and offered his Prasadam and Tirtham to me at that unusual hour to my great delight and fortune. Afterwards I was permitted to attend to my daily duty at Athili. But I must do something to the wife of my friend and so I had to go back again with necessary injections to relieve the suffering of the ailing invalid. After seeing the patient Sri Gurudev was brought to the same house and I had full three hours conversation with him. Then I found him to be a very great Mahapurusha. In short he seems to

be a great Yogi enjoying the full fellow-ship with God. His original restless soul which was tossing in this world of turmoil and suffering seems to have soared high above those regions so as to rest in God for ever. In this land of tears and sorrow our great Guru seems to have mastered by degrees within a very short time all the four Yogas-"Buddhi" by self control, "Karma" by disinterested service, "Bhakti" by self forgetting love and finally he attained the grea -test of all ascents, the Jeeva yoga. This mystical knowledge of the unity of all things in God was finally mastered by him to perfection.

This is the present stage where Gurudev seems to taste continually the eternal life by holding communion with God, and by having him in and close to him perpetually to do service to mankind showing his masterly Universal love, UniversalBrotherhood and unflinching devotion to mankind.

I have heard many Bhaktas calling him as an Avatara, of Sri Radha-Krishna Lord chaitanya, and Sri Pagal Kusama Haranath. In fact he himself unassumingly professes that he was only an ardent devotee of Lord Sri Radha-Krishna. And his conception is that the mere utterance of the said magic name as many times as possible by any mortal irres -pective of caste or creed with unflinching devotion brings on salvation to that individual.

He may be an andhra out-wardly but he is here to broadcast his great mission of universal love and unlimited mercy to all beings. It is no wonder that his Mukti Leelas experienced by so many of his devotees are evedently meant to infuse greater faith in them by bringing them closer and closer day by day.

All credit and respect must be given to brother Sri Madduri Paparao garu for bringing to light the transcendent greatness of this Superb Yogi.

Above all every Andhra must take pride in this great Mahapurusha for being gifted with so many divine powers using them mysteriously for the benefit and salvation of all fellow creatures. May all readers who bear any spark of spiritual life avail themselves of this great opportunity to receive his benediction for eternal salvation ere-long.

Your loving Brother

T. DHANAPATHI RAO NAIDU

L. M. & S.

MEDICAL OFFICER.

శ్రీసద్గురుమూర్తయేనమః

ప్రభుశతకము.

ఉ. శ్రీరమణీయమూర్తి గురు ♦ శేఖర శ్రీహరిలీలసంశ నే
గోరుదు నీప్సితార్థముల ♦ కున్ ఘనశక్తినొసంగ బాదముల్
జేరుదు గొల్వగా భువిన్ ♦ చించెదు నుత్పల చంపకాదులన్
గూరిచి పద్యముల్ నుడువ ♦ గోర్కె జనించెను సుబ్బరాట్ప్రభో. 1

చ. గురు డసమానచిత్తుడవు ♦ గూఢములెల్లను దెల్పుచుండెడున్
పరు డభవుండ వీవు నను ♦ బాగుగ బ్రోచెడి దేవదేవ భూ
సురుడవు సచ్చరిత్రుడవు ♦ సూనృతవాదివి నీవె గాన స
ద్గురువర నిన్ను మోక్షమును ♦ గోరుచునుంటిని సుబ్బరాట్ప్రభో. 2

ఉ. శ్రీకరుణాబ్ధి సద్గురుని ♦ చిత్తమునందున నిల్పి పద్యముల్
లోకమునందు సేయ మది ♦ లోఁగడు హర్షముతోడ గార్యమున్
జేకొనుచుంటి గాని యిది ♦ సేయగ నెంతటివాడ సద్గురూ
నాకును నీబలంబు నిడి ♦ నా పరముండుము సుబ్బరాట్ప్రభో. 3

చ. సురనుత యాదిమూర్తియగు ♦ సుస్థిరమూర్తివి బ్రహ్మవేత్తవై
నిగమముల నెత్తి శిష్యులకు ♦ గాఢప్రభక్తి నొసంగి గూఢముల్
మరుగుల జెప్పి శిష్యులకు ♦ మానసశుద్ధి నొసంగి యెవ్వరున్
యెరుగనిదారి జూపు నిను ♦ నెట్లు భజింతును సుబ్బరాట్ప్రభో. 4

ఉ. మ్రొక్కెద విఘ్ననాయకుని • మూర్తిధరున్ గురువర్యు నాత్మలో
మ్రొక్కెద భారతీ యపర • మూర్తిధరున్ గురువర్యు పాదముల్
మ్రొక్కెద సంస్కృతాంధ్రకవి • ముఖ్యులమూర్తికి సద్గురోత్తమున్
మ్రొక్కెద సర్వమున్ గురుని • మూర్తియటంచును సుబ్బరాట్ప్రభో. 5

చ. కరములు నీకు మ్రొక్కులిడ • కంఠము నామము బల్కుచుండ నీ
చరణములందు హస్తములు • చక్కగ నొత్తుచునుండ గన్నులున్
స్థిరముగ నీదుమూర్తి గని • సేవకబృందమునందు నుండగా
వరగ మిక నిమ్మ తండ్రి వెర • వాడనె వెంకటసుబ్బరాట్ప్రభో. 6

ఉ. అంగజపితృసంభవ మ • హాత్మ గురూ మహి పాతకుండ నా
సంగతి నెంచి కావుమని • సారెకు సారెకు వేడుచుంటి నే
వెంగలినైతి పున్నెముల • వేరుగ సేయకపోతి తండ్రి హృ
ద్రంగమునందు జాలిగని • తప్పక బ్రోవుము సుబ్బరాట్ప్రభో. 7

చ. దినకరుకాంతి జూపుటకు • దివ్వెను చేత ధరించి చూపగా
జను యువి వేకిళ్ళంగి ఘన • సద్గురు సంఖ్యకుమీరు శీలలున్
ఘనముగ దేశమంతటను • గాంతుల గీర్తులతోడ నిండ నే
వనఘ వచింపబూన నెటు • లందుగా పెద్దలు సుబ్బరాబ్ప్రభో. 8

ఉ. భాగవతార్థజన్ముడవు • భక్తుల పూర్వపుణ్యసంచితార్థముల్
వేగమె దోలి శిష్యుల వి • వేకులజేసియు భుక్తిముక్తులున్
బాగుగ నిచ్చి కాతువని • పల్మరు పెద్దలు చెప్ప విందు సం
రాగము నీకు నా కమరె • బ్రోవుము వేంకటసుబ్బరాట్ప్రభో. 9

చ. గురుతరమోక్షమార్గమున • కున్ జన యూహజనించి నీదు స
చ్చరణముబట్టి కొల్చుచును • సద్గతి గోరుచు నీదు సేవలున్
దరికొని చేసియుంటి నిక • ధన్యుడనైతిని సద్గురోత్తమా
కరుణను జూపు నాపయిని • గాఢముగా మది సుబ్బరాట్ప్రభో. 10

ఉ. భోగము లేకపోయినను ♦ బుద్ధి నినుం భజియించుచుండెడు
ద్భోగమె చాలు జన్మ కిక ♦ నుత్తమజన్మకు నింతకంటె మేల్
యోగములేదు కోరికల ♦ యూహల మోహపుగోలలందు నన్
జోగిని సేయుమయ్య గురు ♦ సుందరమూర్తి! సుబ్బరాట్ప్రభో. 11

చ. గురుతరనీకృపారసము ♦ గోరుచు నీపదసేవ సేయుచున్
శరణముజొచ్చియుంటి నిక ♦ సత్కృపజూపియు నేలనుంటివో?
ధర నతిలోభునట్లు నను ♦ దగ్గరజేరగనీక పోరిచెదో
వరద! యనుగ్రహింపు నను ♦ వాంఛ విధిన్ బలె సుబ్బరాట్ప్రభో. 12

ఉ. వ్రాయగనేర నీఘనత ♦ వత్సలతన్ దగ భక్తిబోధలున్
బాయగజాల నీదుమృదు ♦ పాదములన్ హృదయంబునందు నన్
గాయుదువంచు నాహికము ♦ గల్గి సుఖంబులొసంగుదంచు నిన్
బాయనిభక్తితో గొలుతు ♦ పాపవిమోచన సుబ్బరాట్ప్రభో. 13

చ. సరసులు శిష్యపాలురు ♦ సజ్జులు సేవకకోటినెల్ల నా
దరమున గాచి దోసముల ♦ దప్పక ద్రోచియు గోరికోరికల్
మురియుచు నిత్తువంచు జన ♦ ముఖ్యులు నిన్ను స్తుతింపుచుందురో
వరద మహాత్మ ప్రోవుమని ♦ ప్రార్థనజేసెద సుబ్బరాట్ప్రభో. 14

ఉ. ఫాలమునందు నామమును ♦ పాణినిద్రిప్పెడిమాలతోడ మేల్
శాలువతోడ గడ్డమును ♦ జక్కనిమీసములన్ వెలుంగ నీ
కేలున యోగదండమును ♦ కిల్లడలున్ కనకాంబరంబులున్
మేలుగ దాల్చి దర్శనము ♦ మేదిని నీగదె సుబ్బరాట్ప్రభో. 15

చ. వరదుడవంచు నీదు పద ♦ వాంఛను నుంటిని సద్గురోత్తమా
శరములబోలు నీసుగుణ ♦ చక్కని వాక్యపరంపరాళులన్
దొరకొని వేసి మానసపు ♦ దోసములన్ హరియించి శుద్ధిసం
స్ఫురణ మొనర్చి బుద్ధి పద ♦ సన్నిధి నిల్పుము సుబ్బరాట్ప్రభో.

ఉ. సారములేదటంచు పలు ♦ సాధులు వీడుదు ధాత్రిలోన సం
సారమునందు మోహముల ♦ సన్నిధి బాయగలేక "ఎర్ర" కై
కోరి నశించు "మత్స్య"గతి ♦ క్రూరులు బోదురు కర్మబద్ధులై
వారల బ్రోవు భక్తజన ♦ వత్సలతన్ దగ సుబ్బరాట్ప్రభో. 17

చ. గురుడవు కర్మసూరుడవు ♦ గూఢవిశేషమనీషి వార్యభూ
సురుడవు బ్రహ్మచర్యవ్రత ♦ శోభితమూర్తివి యర్థకోరికా
హరుడవు కృష్ణభక్తుడవు ♦ నంజలిసేతును సత్యమూర్తి సు
స్థిరమగు మోక్షమిత్తువని ♦ దీనదయాపర సుబ్బరాట్ప్రభో. 18

ఉ. ప్రేమనుజూపి శిష్యులకు ♦ ప్రేమ వరింపగజేసి సద్గురూ
కామును రూపుమాపి మను ♦ కల్మషదూరులజేసి ప్రోవగా
నీమముదాల్చి భక్తకని ♦ నిర్ణయసింధువువైన నిన్ను నే
నామముతోడ గొల్చెదనొ ♦ నాకిక దోపదు సుబ్బరాట్ప్రభో. 19

చ. తనవలె లోకముండునని ♦ తథ్యముగా మదినమ్మి ధూర్తులున్
ఘనుల మహాత్ములందు గడు ♦ కల్పితదోషము లల్లుచుంద్రు స
జ్జనులు మహాత్ములంచు మది ♦ జక్కగ నెంతురు ధార్తరాష్ట్రుడున్
వినయవిధేయు ధర్మజుని ♦ ఖేదపురీతుల సుబ్బరాట్ప్రభో. 20

ఉ. మోహముతోడ పామరులు ♦ మూర్ఖతనొంది మహాత్ములందు సం
దేహముచేత దోసములు ♦ దెల్పుదు రట్టి మహాపరాధులన్
మోహమునొందనీక కడు ♦ మూర్ఖతబాపుము తండ్రి నీవు దా
సోహముసేతు సత్యగుణ ♦ శోభితమూర్తివి సుబ్బరాట్ప్రభో. 21

చ. జననమునొంది యెద్దియును ♦ చక్కని పుణ్యము లాచరింపగా
నొనరుపనయ్య దోసముల ♦ యూహల పెక్కులు జేసితయ్య నా
ఘనసుకృతంబుచే తుదకు ♦ గాంచితినయ్య భవత్పదంబులన్
మనుపగదయ్య నన్ను కృప ♦ మానక యేలుము సుబ్బరాట్ప్రభో. 22

ఉ. దేహము శాశ్వతంబుగల ♦ దే భువి నెంతటివారికైన నీ
వాహనభాగ్యభోగ్యములు ♦ వచ్చునె వెంటను నంతమందు నీ
దేహిని బ్రోచి నిత్యమును ♦ దివ్యపథంబునఁగూడ గోపరా
గా హరిసేవతుల్యమగు ♦ గాదె భవత్కృప సుబ్బరాట్ప్రభో. 23

చ. గురుని భజించుటే తనువు ♦ కున్ దగుసాధన సద్గుణోత్తమున్
జరణములందు భక్తియును ♦ శ్రద్ధయుఁగల్గిన దాన గణ్య యా
దరణయుఁగల్గు లోకమున ♦ ధన్యతజేసియు మోక్షప్రాప్తి జే
కురు గురుదాస్యమే మిగుల ♦ గోప్యముగాదొకో సుబ్బరాట్ప్రభో. 24

ఉ. ఎంతటియుత్తమాత్మవో మ ♦ హీతలమందున నెంచిచూడ నీ
వింతలు లీలలున్ దెలియ ♦ వేడ్కజనించెను గాని, దానిన్
గొంతయు లెక్కబెట్టగను ♦ కోవిదసాధ్యముగాని లీలలున్
అంతములేక యుండుటను ♦ నార్తుడ నేరను సుబ్బరాట్ప్రభో. 25

చ. పరుల భజించి కష్టముల ♦ బాల్పడి సౌఖ్యములెల్ల కీడి కా
వగమున దుష్టసంగమము ♦ గాంతుల జెందియు పంకలంబులో
దిరుగగనేల ముక్తికిని ♦ దివ్యపథంబగు సర్వసౌఖ్యముల్
స్థిరముగ నిచ్చు నీభజన ♦ జేసిన జాలదె సుబ్బరాట్ప్రభో. 26

ఉ. అద్రిజనాథుసన్నుత! మ ♦ హామహితాత్మ! మహానుభావ! సా
ముద్రికశాస్త్రరీతిగల ♦ మూర్తివి నీ పదసేవ జేయగా
ఛిద్రములెల్ల దీరె నిక ♦ చిన్మయశాంతస్వభావ తండ్రి! నే
భద్రితతోడ నీపయిని ♦ పద్యములల్లెద సుబ్బరాట్ప్రభో. 27

చ. కరములు పాదముల్ హృదయ ♦ కర్మలు వాక్కులు సేయుపూజలున్
మురిపెముతోడ సద్గురుని ♦ మ్రొక్కుచు జేసిన పెక్కుజన్మలన్
కొరవడియున్న పాపములు ♦ కుంగియు నొందగరాని మోక్షమున్
దొరకును గాదె నీభజన ♦ తో సమమే దిక సుబ్బరాట్ప్రభో. 28

ఉ. పుట్టుచు గిట్టుచున్ భువిని ♦ బోవుచు జన్మలనేక మెత్తుచున్
పుట్టినవాదినుండి నిను ♦ బుద్ధి దలంపక కాలవ్యగ్రతన్
నెట్టుచు జీవమున్ గడిపి ♦ యీల్గినపిమ్మట నేమిగల్గు నిన్
బట్టిన నెట్టిబాధ లును ♦ బాయును గా ధర సుబ్బరాట్ప్రభో. 29

ఉ. మరణమునొందగ జీవి పర ♦ మార్గమునందున పుణ్యకార్యముల్
హరిహరి చేయనైతి నని ♦ యార్చిన నేడ్చిన నేమిలాభమౌ
గురుని భజించి జన్మలను ♦ గోనక పూర్వపుణ్యసజాలముల్
చెదరకయున్న సద్గతికి ♦ తావిక లేదుగ సుబ్బరాట్ప్రభో. 30

ఉ. కర్మనుబట్టి మానవులు ♦ కర్మలచేయుచు కాలకర్మలన్
మర్మమెరుంగలేక నిను ♦ మాధవుడంచని యెంచలేని యా
దుర్మతులైనవారలకు ♦ త్రోవనుజూపియు భక్తినిచ్చి నీ
ధర్మము నీవు చేసెదవు ♦ ధాత్రినిగానరా సుబ్బరాట్ప్రభో. 31

చ. సురగణపూజితుండవగు ♦ శోభితనాయుడ వంటి సద్గురో
చరణము పట్టియుంటి నిక ♦ సత్పథమున్ దగ జూపుమంటి నా
యరమున నుండుమంటి నిల ♦ యుర్విసమస్తము నెల్ల నీవెగా
నిరతము నమ్మియుంటి నను ♦ నీకృప నేలుము సుబ్బరాట్ప్రభో. 32

ఉ. సాధుమతంబుబూని కడు ♦ శాంతత సత్యము భక్తియందు నీ
సాధన లుంచి బ్రహ్మపథ ♦ సంస్థితి దీక్షనుబూని భక్తులన్
శోధనజేసి చేసి మది ♦ శుద్ధిగ నన్నుపదేశసారమున్
బోధనసేయు దేవుగద ♦ పూర్ణకృపామతి సుబ్బరాట్ప్రభో. 33

ఉ. గురునకు దల్లిదండ్రియును ♦ గూరిమి బంధులు మిత్రులెల్లరున్
సరిపడబోరు భార్యయును ♦ సంతతి గూడను బోల్పరాదు స
ద్గురువరుకంటె నీశ్వరుడు ♦ గూడను లేడు భవత్సముండు నీ
ధర నిక లేడు లే డనుచు ♦ దప్పక చాటెద సుబ్బరాట్ప్రభో. 34

ఉ. కొందరు భక్తిగీతముల ♦ గొందరు నీ సునామమందునన్
గొందరు దర్శనాదులను ♦ కొందరు చిత్రపటంబులందునన్
గొందరు సేవజేయుచును ♦ గోరుచు కాలముబుచ్చుచుండువా
రందరు నీ కృపన్ గనగ ♦ నిచ్ఛను వేచిరో సుబ్బరాట్ప్రభో. 35

చ. గురువర నీ దయారసము ♦ కున్ సరిపోల్పగ లేదు ధాత్రి నీ
వరజనితప్రభావమున ♦ వ్రాసితి పెక్కులు పద్యగద్యలో
వరద! మహాత్మ! నీబలము ♦ వర్ధిలి నీ కృపయుంటగాని నా
తరమె రచించ నీ చరిత ♦ దాసుడ నేలుము సుబ్బరాట్ప్రభో. 36

ఉ. మూలము జన్మకున్ మొదట ♦ ముఖ్యులు తల్లియు దండ్రి చూడగా
మూలము జన్మసౌఖ్యముల ♦ మోదమునొందగ భార్య బిడ్డలున్
మూలము జన్మభోగముల ♦ ముస్గగ విత్తమి వన్ని మిథ్యయౌ
కాలము దీరునాడు నిక ♦ గాచుట కెవ్వరు సుబ్బరాట్ప్రభో. 37

చ. కరుణను జూప భక్తులకు ♦ గాను దేహము దాల్చి భక్తియున్
గరపగ జన్మమెత్తితివి ♦ గాకను నీ వొక మానవుండవే
వరద! భవత్కృపన్ గనగ ♦ వాంఛజనించి భజింతు నాత్మలో
గురువర! యెట్లు గాచెదవొ ♦ కోరిక దీర్చి సుబ్బరాట్ప్రభో. 38

ఉ. సుందరనామధేయ కదు ♦ సుందరమూర్తివి మానవుండవై
నందుకు కృష్ణమూర్తివయి ♦ నందుకు చిత్రపులీలలన్నిటా
నందమునొంద జూపగలయందుకు ♦ నన్నొక దాసుగాను గో
విందస్పృజించినందులకి ♦ వేపది వేలిక సుబ్బరాట్ప్రభో. 39

చ. పరమదయాత్మ! "కుక్క" నిక ♦ బంగరుపీటను బెట్టినంత నే
గురుతరమైనమార్గమున ♦ కుందగవచ్చునె? యట్లె దేవ నీ
చరణము లందినన్ జడుడు ♦ సత్ఫలవాంఛితుడౌనె కర్మచే
ధర నటుగాక దుర్జనుల ♦ దప్పక యేలుము సుబ్బరాట్ప్రభో. 40

ఉ. ధారణ నిల్పి నీపయిని ♦ దాస్యము సేయగ బుద్ధినీయుమా
సూరిజనాళి మే లనెడి ♦ సూనృతవాదివి భక్తవత్సలా !
కూరిమితోడ శిష్యులను ♦ గోరి తరింపగ సేయ నెంచి సం
చారము సేయుచుంటివి నిజం ♦ సత్యప్రవర్తక సుబ్బరాట్ప్రభో. 41

చ. పురములకేగి భక్తులను ♦ బోల్చి వచించుచు వారివారి యా
దరముల నొంది నీ యుచిత ♦ ధర్మసుబోధల సేయుచుండు నీ
చరణము లాశ్రయించెదను ♦ స్వార్థమువీడుచు త్యాగబుద్ధితో
దరి నిక జేర్చి కావగను ♦ ధర్మము నన్నిక సుబ్బరాట్ప్రభో. 42

ఉ. భారముగల్గు నీ తనువు ♦ బాధల నెంచి సహించ నేర నో
కారణదేహమూర్తి నిను ♦ గాంచితి నించుక పుణ్యముంట చే
మారువచింపకే సతము ♦ నాదగు దోషము లెల్ల త్రుంచియున్
జేరుప నీదుసన్నిధికి ♦ జేతులు మోడ్చెద సుబ్బరాట్ప్రభో. 43

చ. అడిగి వరంబు లిమ్మనుచు ♦ నక్క[illegible] భక్తులు బట్టువంచు నీ
నడకలు నీ ప్రసాదములు ♦ న్యాయపుభక్తిప్రబోధనాదులున్
కడువడి మాయవేషమున ♦ గైకొనియున్నను మోసపోక నే
నుడువు మనుంటి బ్రోవగ న ♦ నున్ మని నీ గతి సుబ్బరాట్ప్రభో. 44

ఉ. వారిజసంభవుండు నగు ♦ వాణిపురుండును రుద్ర శేషులున్
వారిజనాభుఁ డంశు నిను ♦ వాకొన నేరకు టున్న నేను తె
క్కా! రవిచంద్రమూర్తులను ♦ గన్నులలో దగ జూపి ముక్తికిన్
జేరుప సద్గురుండవయి ♦ సిద్ధుడవైతివి సుబ్బరాట్ప్రభో. 45

చ. చెడును గృహంబులున్ పురులు ♦ సిద్ధముగా గల భాగ్యభోగ్యముల్
జెడును యశంబు బిడ్డలును ♦ జేడెలు పాడెలు పంటలాదిగా
జెడును సమస్తమున్ భువిని ♦ శ్రీకర నీ పదపద్మ సేవగో
జెడని దటంచు నెంచెదను ♦ శ్రీహరివంశజ సుబ్బరాట్ప్రభో. 46

ఉ. పంజరమందు జిల్కకును ♦ బల్కుల జెప్పియు సంతసించి హృ
ద్రంజనసెందువానిగతి ♦ రాథికనాథుడు నీదు శాత్మలో
కుంజర మెక్కడోమ గని ♦ కుత్తుక జొచ్చిసతీయ నుండి భ
క్తాంజలి నొందుచుండె నిక ♦ హాస్యులు మే లన సుబ్బరాట్ప్రభో. 47

చ. వరము ఫలించు పుత్రికలు ♦ వర్ధిలు పుత్రులు గల్గు భోగముల్
దొరకును భాగ్యముల్ గలుగు ♦ తోరపు పంటలు పాడి యబ్బు సు
స్థిరముగ భూములున్ వెలయు ♦ చిత్తము నిల్చును నీదు సేవచే
దొరకును దుర్లభంబు నగు ♦ దోరపుమోక్షము సుబ్బరాట్ప్రభో. 48

ఉ. నిక్కము నీకృపన్ బడసి ♦ నీపయి నే శతకంబు జెప్పగన్
గ్రక్కున నూహ కల్గి నిను ♦ గాఢముదంబున డెందమందునన్
జక్కగ గూరుచుండుమని ♦ సాగిలి మ్రొక్కుచు జెప్పుచుంటి నీ
వెక్కడి కేగరాదనుచు ♦ వేడుచునుంటిని సుబ్బరాట్ప్రభో 49

చ. ధరను సమస్త జీవులును ♦ దా గతకర్మల బుట్టి చచ్చుచున్
బరగుట జూచి చూచి భవ ♦ బంధములన్ దరియించు మూక్ష్మవా
తెఱవును గాంచలేక నిను ♦ దివ్యగురుండని యెంచ కీ నరుల్
స్థిరమగు ముక్తిమార్గమును ♦ జెంద ఁ దేటికి సుబ్బరాట్ప్రభో. 50

ఉ. పాటల గొల్తు నిన్ను భవ ♦ బంధవిమోచనకంచు భక్తి నీ
చాటును జొచ్చి వేడుచును ♦ సత్పథమున్ దయచేయ గోరు నా
మాటల నాలకించి యభి ♦ మానముజూపియు నన్ను నేలి మో
మోటములేక ప్రోవు మిక ♦ మూర్ఖుడ నజ్ఞుడ సుబ్బరాట్ప్రభో. 51

చ. వటుడవు సద్గురుండవు ని ♦ వారితదోషుడవైన నీవు నా
కెటులొ లభించినావు మును ♦ హెచ్చగుపుణ్యము లేమిచేసితో
వటతరుశాఖపత్రమున ♦ వార్ధిని గ్రీడల నాడు దేవ సం
కటముల ద్రోసి ప్రోవు మిక ♦ కంబుగళాభవ! సుబ్బరాట్ప్రభో. 52

ఉ. ధ్యానము దానమున్ గలసి ♦ తావకదాస్యము చేయుచుండుటన్
జ్ఞాన మొసంగి ప్రోతు వని ♦ కాంతును గోరితి సద్గురోత్తమా
దీనదయాళువుం డనెడి ♦ దేవరనామము సార్థకంబుగా
బాగానియు నన్ను బ్రోవు మిక ♦ బోధసుధానిధి సుబ్బరాట్ప్రభో. 53

చ. విటుని మరంగి యుండగల ♦ వేనకువేలుగ సేయుకార్యముల్
దిటముగ సేయుచున్ గులట ♦ తీవ్రమనంబున జూడగోరు నా
విటుని నదేవిధంబుగను ♦ వేడ్కను నే పని సేయుచున్న నా
కుటిలపుమానసంబు నిను ♦ గూడగ సేయుము సుబ్బరాట్ప్రభో. 54

ఉ. జ్ఞానముతోడ సద్గురుడ ♦ చంచలప్రేమను జూపి నిత్య మీ
మానవకోటి కెల్ల వస ♦ మాలిధయుండగు వాని వాసమున్
మానక యిమ్మువాడనుచు ♦ మాన్యులు సెప్పగ విందు నందుచే
మానసమందు గొల్తు నిను ♦ మద్గురు వేంకటసుబ్బరాట్ప్రభో. 55

చ. కొలువులు నిన్ను గూర్చియును ♦ గోరికలెల్లను నిన్ను గూర్చియే
పలుకులు నిన్ను గూర్చియును ♦ భావముగూడను నిన్ను గూర్చియే
తలపులు నిన్ను గూర్చియును ♦ ధర్మము లన్నియు నిన్ను గూర్చియే
వలపులు నిన్ను గూర్చియును ♦ వర్ధిల సేయుము సుబ్బరాట్ప్రభో. 56

ఉ. సుంతయు ప్రేమతో యతుల ♦ జూడగ బోవుచు నీదు దాస్య మొ
క్కింతయు సేయకున్న మరి ♦ యెందులకో యిక బుట్టి గిట్టుటల్
వంతల కంతకుండ వగు ♦ వారిజనాభ భవత్పదాల నొ
క్కింత భజింప గల్గుగద ♦ యిష్టఫలంబులు! సుబ్బరాట్ప్రభో. 57

చ. నిలువదు నా మనం బొకట ♦ నీరజనేత్ర! భవత్పదంబుపై
నిలిచెను నన్ను నేగతిని ♦ నీవు దయన్ దగ నేలనుంటివో
కొలిచెద నిన్ను నాహృదయ ♦ గోళమునందున భక్తితోడ నే
నిలుతును బ్రోవ దప్ప దిక ♦ నీకు దయాపర సుబ్బరాట్ప్రభో. 58

ఉ. కాంతలు గొంద రాత్మభవ ♦ గాఢపుభక్తిని సేవసేయ నీ
స్వాంతమునందు దండిగతి ♦ సాధువశీకరమూర్తివయ్య వే
దాంతము జెప్పి భక్తియును ♦ ధాత్రి పతివ్రతశీలతత్త్వ మే
కాంతము దెల్పి కీర్తులను ♦ గాన్కలొసంగవె సుబ్బరాట్ప్రభో. 59

చ. ఇలను జనించినందులకు ♦ నెన్ని సుఖంబులు గల్గియున్న నీ
బలమును గాంచనట్టి కల ♦ భాగ్యము లన్ని నిరర్థకంబు దా
గలిమి యదెంత యున్న కుల ♦ కాంతకు గోరెడు కుంకుమంబుతో
దిలకము లేని మోముగతి ♦ దేవ యగున్ గద సుబ్బరాట్ప్రభో. 60

ఉ. మానక నిన్ను గొల్చుజన ♦ మాన్యులు సద్గుణభక్త శిష్యులై
ధ్యానము జేసి ముక్తికని ♦ దప్పక బోదురు నీదు బోధచే
జానలు నీప్రబోధమున ♦ జాల పతివ్రతలై చరించెడున్
గాన మహాత్మ! యద్భుతము ♦ గల్గును నీకు నిక సుబ్బరాట్ప్రభో. 61

చ. తలతును నీదుమూర్తి నిక ♦ దామరసాక్షుని యంశసంభవా
దలతును నీదు నామమును ♦ దండ్రిసమంబగు ప్రేమ జూపుటన్
దలతును నీదు లీలలను ♦ దైవసమానుడవంచు భక్తితో
దలతును నిన్నె యన్నిటికి ♦ దాసుడ బ్రోవుము సుబ్బరాట్ప్రభో. 62

ఉ. మానసమందు రాధయును ♦ మాధవుడున్ భవదీయమూర్తిలో
గానగ వచ్చుచుందు రొక ♦ కాలమునందున గొప్పకాంతులున్
గానగనయ్యె దేహమున ♦ గల్గుచునున్నవి రంగులెన్నియో
భానుప్రకాశలీలలను ♦ పల్కగ నావశమా సుబ్బరాట్ప్రభో. 63

చ. కలగతి నున్న దీ జగతి ♦ గర్మమదంతయు సద్గురోత్తమా
చలమువహింపకయ్య నను ♦ జక్కగ జూడగదయ్య యాత్మ నీ
బలమును నమ్మితయ్య నిజ ♦ పావనపాద మొసంగుమయ్య ము
క్తిలలన గూర్చుమయ్య మది ♦ గీర్తన సేతును సుబ్బరాట్ప్రభో. 64

ఉ॥ నాలుక రాతి కావరులు ♦ నాట్యము జేసి వసించు రంగమౌ
శాలగ జేసి వారలను ♦ సద్హృదయంబున నిల్పి చిత్రలే
ఖాలను మూర్తి సంతముల ♦ గన్బడ సేయుచునుంటి వీవు నీ
లీలలు గాంచ నద్భుతము ♦ లేగదా వేంకటసుబ్బరాట్ప్రభో. 65

చ. పలుకుల నమృతంబు ఘుస ♦ భక్తిని పాంగవళంబు ప్రేమలీ
లలను మహాముదంబు జను ♦ లం దనురక్తియు ప్రేమమూర్తియున్
గలిగిన సద్గురోత్తముని ♦ గన్నుల జూచితి నిన్ను జన్మ స
త్ఫల మిక నొందె నాకు ♦ గతపాపుడ నైతిని సుబ్బరాట్ప్రభో. 66

ఉ. భూతలమందునం జెదటను ♦ పూర్ణముగా నివసింతు వన్న నీ
ఖ్యాతి యథార్థమయ్యె గల ♦ కారణగుప్తుల జూచియుంటినే
మూతలు బిడ్డలన్ మఱియు ♦ మాటలు నోరును లేనిజీవులన్
జేతన బెట్టు దెబ్బలను ♦ వేడ్క భరించుట సుబ్బరాట్ప్రభో. 67

చ. పుడమి సమస్త భోగములు ♦ బొందిన లాభములేదు నిక్కమౌ
నడకయుగాదు చచ్చినను ♦ నా యనువారలు వెంటరారు; ఎ
వ్వడు ఘనయాపదాళి గని ♦ వాని దరింపగ జేసి ముక్తి దా
నిడునో యతండె సద్గురుడు ♦ నీ ధర గాంచితి సుబ్బరాట్ప్రభో. 68

ఉ. ఇక్కడనుండి దగ్గరగ ♦ నేర్పడియుండినయూళ్ళ కేగుచున్
జక్కగ సామ వాక్యములు ♦ జాటుచు పండెడి పక్కయందు నే
రొక్కడనుండి నీ విటు ప ♦ వుండిన లీలలు జూపుచుందు వీ
వెక్కడ నిన్ను బోల్పగను ♦ నెక్కడ నే నిక సుబ్బరాట్ప్రభో. 69

చ. అహము నశించె నీ భజన ♦ నార్య! మహాముదమాయె సద్గురూ
యిహమున గల్గు కోర్కెలను ♦ నిచ్చెడి ధాత వటంచు మ్రొక్కెదన్
బహుతరజన్మకర్మలను ♦ బారగ ద్రోలెడి తండ్రివౌచు నీ
సహనము జూపుమయ్య! గురు! ♦ సద్గుణపండిత! సుబ్బరాట్ప్రభో. 70

ఉ. లెక్కకు మీరినట్టు ఘన ♦ లీలల నెన్నిటు చేసికొందు నీ
వక్కట మానవుండవయి ♦ యక్కఱలేని భవంబునొందఁ దే
రెక్కిన సద్గురుండవయి ♦ యెన్నగ మానవదుర్భరంబులౌ
చక్కని లీల లన్నిటిని ♦ సాంతము జూపుట సుబ్బరాట్ప్రభో. 71

చ. కరుణకు సాటిలేని మిము ♦ గాంచినతోడనె కౌతుకంబు నీ
చరణము జూచినాను కడు ♦ సంతసమున్ మది గ్రాలె నాకు నే
వెరపును లేదు నీ భజన ♦ వీడక చేతును నన్ను నింక నే
తెరవున గాచి ప్రోచెదవొ ♦ దేవ యెఱుంగను సుబ్బరాట్ప్రభో. 72

ఉ. పక్కల బొన్పులందు దడ ♦ వన్ శయినించినగుర్తెల్ల నీ
వెక్కడనున్నగాని గన ♦ నెంతో ముదంబగు ముద్దుగుఱ్ఱ ఁజల్
చక్కనిపాద మొక్కయెడ ♦ సంతస మొందగనుంటి జూడ నీ
వక్కట దేవమూర్తివని ♦ యప్పుడు దోచెదె సుబ్బరాట్ప్రభో. 73

ఉ. వంటక మొక్కచోట గల ♦ వస్తువులెల్లను దీరియుండగా
తుంటరిమూక వచ్చి తమ ♦ తో నెదురించి భుజించి కీడుచే
నుంటి నటంచు చెరిఁగి ఘన ♦ యుత్తమపత్రము నీవు వ్రాసియా
తుంటరిమూక దృప్తులుగ ♦ దోడనె సేయవె సుబ్బరాట్ప్రభో. 74

చ. దురమున ధూర్త మానవుల ♦ దుష్టములెల్లను మాపి బోధచే
గరువములెల్ల బాపి యసు ♦ కల్మషదూరులజేసి దేవ నీ
చరణము నిచ్చి సాకి గత ♦ జన్మల సంచితపూర్వకర్మలన్
దరికిని రాకయుండునటు ♦ దాసులజేయవె సుబ్బరాట్ప్రభో. 75

ఉ. అంతములేని లీలలును ♦ సద్భుతప్రజ్ఞలు నుంటిజూపి నీ
వెంతకునైన సేయుటకు ♦ నేర్పడి యుంటివటంచు నెంతు నీ
వింతలు జూపినావు కడు ♦ వేడ్కయొసంగితి వీవు నాకు నిం
కెంతటిమాట మిచ్చెదవొ ♦ యేమి యెఱుంగను సుబ్బరాట్ప్రభో. 76

చ. ధరను సమస్త మీ జనుచు ♦ తథ్యముగా నెఱుగంగలేక నే
నెఱుగుదు సర్వము న్ననుచు ♦ హెచ్చుగ గర్వితుఁడైన నాకు నీ
చరణము జూపినంత నిజ ♦ స్వాంతమునంగల రాజసంబు దా
నరిగె మహాత్మ నిన్గొలుతు ♦ నచ్చపుభక్తిని సుబ్బరాట్ప్రభో. 77

ఉ. కాయమునందు సర్వములు ♦ గన్పడు టొక్కటివింత వెండియున్
గాయము పెక్కురంగులుగ ♦ గన్పడు టొక్కటివింత క్రమ్మరన్
గాయమునందు రాధయును ♦ గన్పడు కృష్ణుని దొక్కవింత నీ
మాయలు జూడ నద్భుతము ♦ మాయను ముగ్గితి సుబ్బరాట్ప్రభో. 78

చ. గురువర నీ కృపారసము ♦ గుమ్మరవోసిన బెండు గుండునౌ
గురువర నీ కృపారసము ♦ గూడకయుండిన గుండు బెండునౌ
పరమదయాత్మ యీ పృథివి ♦ భక్తులునైనను గాకపోయినన్
ధర గన నీ కృపాకృపల ♦ ధర్మము దప్పునె సుబ్బరాట్ప్రభో. 79

ఉ. కూళతనంబుతోడ నిను ♦ గూర్చియు భక్తిని సేయకున్న భూ
గోళమునందు జన్మ మిక ♦ ఘోరభరంబగు బుట్టు జేటు దో
షాళిని బాపు నీ భజన ♦ సత్పదముక్తినొసంగు దోవ ధా
రాళపు రాజబాటగద ♦ రా నిను గొల్చుట సుబ్బరాట్ప్రభో. 80

చ. భవమునులేని నీవు ధర ♦ భారము మాన్పగ దివ్యలీల సం
భవమునుబొంది క్రూరులను ♦ భక్తుల జేసియు సద్గురుండవై
యవనిని గాచి భక్తియను ♦ నమృతవర్ష మొసంగి నీదు నా
యువు గల యంతదాక గుణ ♦ యోధుల జేయవె సుబ్బరాట్ప్రభో. 81

ఉ. ధర్మప్రతిష్ఠకై భవము ♦ ధారుణి నందినవాడ వీవు నా
కర్మల ద్రుంచి జన్మ మిక ♦ గల్గక సేయుము యొక్కవేళ నా
కర్మముజాల కే భువిని ♦ గల్గుటె కల్గిన భక్తియందు స
ద్ధర్మమునందు నా మనసు ♦ దప్పక నిల్పుము సుబ్బరాట్ప్రభో. 82

చ॰ జలములనుండు కూర్మ ఝషమ ♦ జన్మల దాలిచి సక్రమంబు సూ
కర నరసింహరూపముల ♦ వామన రామత్రయంబు దాల్చి నీ
బలమును జూపి కృష్ణుడవు ♦ బౌద్ధుడవై కల్క్యవతారమున్
నిల నిక బుట్టనుండియును ♦ నిట్లు జనించితె సుబ్బరాట్ప్రభో 83

ఉ॰ అగ్గికి బట్టునే చెదలు ♦ నంబుజమిత్రుని కంటునే తమం
బెగ్గులు నల్లె నీరు ధర ♦ నెవ్వియు వాగిన నేమి బోవు మేన్
గగ్గురుపాటు గల్గు నిను ♦ గాంచిన లీలల నెంచినంత నా
దగ్గరనుండి కావు నను ♦ తండ్రి పరాత్పర సుబ్బరాట్ప్రభో. 84

చ॰ వినుము మదీయప్రార్థనలు ♦ వేదవిదుండ వటుండ మ్రొక్కెద నా
మనమున నిన్ను నుంచి యభి ♦ మానముతోడను సేవసేయుచున్
దినములబుచ్చుచుంటి నిక ♦ దేవర యిందుకు దగ్గ కానుక నా
కనయము నీయ బాధ్యుడవు ♦ గావె మహాప్రభు సుబ్బరాట్ప్రభో. 85

ఉ॰ పాపులు ధూర్త మానసులు ♦ పావన నీపయి లేనినిందలున్
మోపిన మోపుగాక నవి ♦ మూఢులు నమ్మిన నమ్మెగాక నీ
చూపెడి లీలలందు ఘన ♦ చోద్యము గాంచిన భక్తులెల్ల నీ
ప్రాపున గోరి పాదముల ♦ బాయకయుండరె సుబ్బరాట్ప్రభో. 86

చ॰ అకలుష యోగిపంక్తికల ♦ శాబ్ధిశశాంక మహాత్మ నాగమాం
బకును ననంతమాత్యులకు ♦ పావనపుత్రుడవయ్యు శిష్యకో
టికి నిటు పట్టుగొమ్మవగు ♦ టే ధర మా సుకృతంబు సుబ్బరా
డ్నుక మము గావ బుట్టితివి ♦ శోభితమూర్తి పి సుబ్బరాట్ప్రభో. 87

ఉ॰ తామరపాకుసన్ జలము ♦ దా నొకబిందువయ్యేని నంటున
ట్లీ మహి మంటిలోనబడి ♦ యేర్పడు కుమ్మరపుర్వురీతిగా
నేమియు గర్మ నిందలను ♦ నెన్నిటు వేసిన నిన్ను నంటునే
కామితదూర యార్తజన ♦ కల్పకభూజము సుబ్బరాట్ప్రభో. 88

ఉ. పావనమైన నీచరిత భావములున్ ♦ విన జన్మముక్తి వా
గావున నీదుసేవ మది ♦ గాఢముదంబున సేయుచుందు నా
భావమునందు నిల్పి భవబంధములన్ ♦ దెగగోసి నాదు స
ద్ధ్యానము నీదుపాదముల ♦ బాయకసేయుము సుబ్బరాట్ప్రభో. 89

చ. అనఘులు, హంసలేగతిని ♦ నంబుల క్షీరములున్న నేర్పుతో
డను నవి వేరుపర్చియును ♦ ధాత్రిని బాలనుగ్రోలు నట్టి స
ద్గుణగురులందు మేలులను ♦ గాంతురు; ఇంకను ధూర్తులెల్లరున్
శునకపు శల్యహారగతి ♦ జూడరె తప్పుల సుబ్బరాట్ప్రభో. 90

ఉ. కాయము రోగసంభవముగాక ♦ తిరంబును లేక యుంటచే
కాయజు పితృనంశ నిను ♦ గాఢ ముదంబున గొల్చి డెందమున్
బాయక నీకు నిచ్చి కృత ♦ పాపములన్నియు ద్రోలియుండి నా
కాయము దాచియుంచెదను ♦ కాలుని కీయక సుబ్బరాట్ప్రభో. 91

చ. ఇడుమల మూలమైనదగు ♦ నెంచగలేని భవాబ్ధిదాటనె
వ్వడు గననేర్చు నీభజన ♦ వారిజసంభవ! కోరి నావగా
కడువడి జేసికొంచు నిను ♦ గర్ణధరుండ వటంచు నెంచుచున్
వడివడి దాటకున్ననిక ♦ వచ్చునె మోక్షము సుబ్బరాట్ప్రభో. 92

ఉ. పొంగవు లోకభూషణల ♦ బుద్ధి దలంపవు దూషణాదులన్
లొంగవు దుష్టచిత్తులగు ♦ లోకులు సేయు తిరస్కారాదులన్
క్రుంగవు నీదు భావమున ♦ గీడును గోరవు ధూర్తులందు హృ
ద్రంగమునందు సాత్వికము ♦ దాల్చిన మూర్తివి సుబ్బరాట్ప్రభో. 93

చ. భువిని ద్విజుండవై సుగుణ ♦ బోధుడవై హరిభక్తమూర్తివై
రవి సమకాంతివై హృదయ ♦ రంగపు జీకటి ద్రోలువాడవై
కవివి మహాత్మవై మిగుల ♦ గ్రంథములన్ రచియించువాడవై
భవమును బాపలేవె గురు ♦ వర్య తపోనిధి సుబ్బరాట్ప్రభో 94

ఉ. చక్కనిమూర్తి వీవగుట ♦ సద్గురు డొక్కఁడ "చంద్రగొండ"లో
నొక్కనుమహోత్సవాలు నగు ♦ నుత్తమ కన్మకులాంగ సంత దా
నెక్కఁడనుండియో వృషభ ♦ మేగియు గ్రుమ్మిన గాలు విర్గగా
నక్కమలాక్షి స్వప్నమున ♦ నాపద బాపవె సుబ్బరాట్ప్రభో. 95

ఉ. వేడిన వేడుకోలులను ♦ వేడ్క నొసంగుచు గుల్కుచుండినన్
గూడియు గోర్కె లీయకయె, ♦ కూర్చునియుండిన నిన్ను నింక నే
వీడను గొప్పవాడ వని ♦ వీధిని బెట్టక మాను హెచ్చులన్
జూడను సద్గురుండగుట ♦ జూడుము నన్ గృప సుబ్బరాట్ప్రభో. 96

చ. సుజనమహాత్మ నీ జనన ♦ శోభిత మెట్టిదొ యెంచలేను యే
కుజనులకైన భక్తియును ♦ కూరిమి హెచ్చుగఁజేసి భక్తి నా
ధ్వజమును నెత్తి భక్తులకు ♦ తథ్యపుమార్గము జూపు నీ పద
ద్రజమును గోరుచుంటి నిక ♦ దాల్తు శిరంబున సుబ్బరాట్ప్రభో. 97

ఉ. రంగనియంశు వీ వనుచు ♦ రమ్యత భక్తిని గొల్చినందుకున్
అంగజుతండ్రిమూర్తి వని ♦ యార్తుడనై పడి వేడినందుకున్
భంగములేని సత్పథము ♦ బాగుగ నిచ్చియు నాఋణంబు దీ
ర్చంగను నెంచి యీ ఋణ పి ♦ రాగము నొందుము సుబ్బరాట్ప్రభో

చ. నిజముగ దేవదానవుల ♦ నీవు విమర్శనజేసి యందులో
సుజనుల గాచినావు యిది ♦ జూడగ పక్షముబూనియుండుటల్
నిజమగుచుండె నిప్పు డిటు ♦ నీవు దలంపక యెల్లజీవులన్
భజనయొనర్చినన్ విడిన ♦ బాలనసేయుము సుబ్బరాట్ప్రభో. 99

ఉ. ఎందుకు రామచంద్రపుర ♦ మేగితి, నీ పదదర్శనంబు నే
నెందుకు జేసినాడనో, య ♦ దేమి విచిత్రమొ సాధుమూర్తులన్
నెందర జూచినన్ మనసు ♦ నెన్నడు భ్రాంతిని బొందనట్టి నా
డెందము నీ పయిన్ మరులు ♦ నెందుట యేమిది సుబ్బరాట్ప్రభో.

చ. కడుపున కొక్కముద్దయిన ♦ గావలె నంచును నోటబెట్టకే
ముడుపున కొక్కకానియును ♦ మోహమునొందక భక్తకోటికిన్
కుడుపగ కట్టి ముద్దులను ♦ గూర్చుచు మోక్షము నియ్యనుంటి వీ
పుడమిని సర్వదేవతలు ♦ బోలరు నీ కిక సుబ్బరాట్ప్రభో. 101

ఉ. చంపక యుత్పలంబులను ♦ సద్గురు నిన్నిటు వేడినందుకున్
పెంపువహించి మోక్షమును ♦ ప్రేమ నొసంగుము నీదు సేవ నే
డెంపున జేసినందులకు ♦ దీర్ఘము గోర్కుల, లేకయున్న నీ
సొంపును లెక్కసేయ నిక ♦ జూడ మకేమియును సుబ్బరాట్ప్రభో. 102

చ. ఉడుగవు భక్తకోటులను ♦ సర్వపుగోర్కులతోడ నెమియున్
విడువవు నీదు పాదముల ♦ వేడ్క భజించెడి భక్తకోటులన్
నుడువవు భక్తినింగొలచు ♦ నోటిపురాణపుగాధ లేవియున్
గుడుపవు వేళగానియెడ ♦ గొంచెమునైనను సుబ్బరాట్ప్రభో. 103

ఉ. లీలల నెన్ని చూపినను ♦ లీలల నెన్నిటి వ్రాసి పద్యముల్
మాలల నెన్ని వేసినను ♦ మానసమున్ గడు సంతసింప నే
లీల మదీయయాత్మ సుఖ ♦ లీలల నొందునో తోపదాయె నా
పాలిటి ప్రేమమూర్తివయి ♦ పాలన సేయుము సుబ్బరాట్ప్రభో. 104

చ. చెలిమియు గల్మి ధూర్తులకు ♦ జేటును దెచ్చును భక్తకోటికిన్
కులమును గౌరవంబు ఘన ♦ కోవిదమూర్తులకేయు సద్గురున్
గొలిచినవానిజన్మ బుధ ♦ కోటికి సూర్యదిగంత కీర్తితో
నిలుపును నీదు సేవ కడు ♦ నిర్మలజ్ఞానము సుబ్బరాట్ప్రభో. 105

ఉ. సూరిజనాళిసేవ్యపద ♦ శోభిత శింగనగంబునందు ను
ద్దారి పయోధిచంద్రుడన ♦ దోషహరుండగు సాంబయాఖ్యకున్
కూరిమి పుత్రుడన్, సుజన ♦ కోవిదభక్తుడ పాపరాయుడన్
సూరుడ, గామయాంబకును ♦ సూనుడ గావుము సుబ్బరాట్ప్రభో 106

చ. ముదమున నేను నీ శతక ♦ మున్ రచియించితి హూణవర్గముల్
పదియును దొమ్మి దాపయిని ♦ బాగగు నల్బదివత్సరంబునన్
ముదముగ మాసముల్ గనగ ♦ మూడిరు లాపయి నొక్క సంఖ్యలో
మొదటిదినంబునందు ఘన ♦ మున్, గొనియాడితి సుబ్బరాట్ప్రభో.

చ. గురువర నీదు పాదముల ♦ కున్ తవ శిష్యులకెల్ల "నాలకున్"
పరమపతివ్రతామణులు ♦ పావన నీదగు సేవ సేయు నా
తరుణుల కాదిమూల మగు ♦ తథ్యపుప్రేమకు నీదు చర్యకున్
నగవర మంగళంబు గాను ♦ నాగమనందన సుబ్బరాట్ప్రభో. 108

గురుచరణారవిందార్పణమస్తు.

సంపూర్ణము.

చా టు ధా ర.

మహాత్మా, గురూత్తమా, ప్రభూ!

తమరు మాపురము విడిచి వెళ్ళిన తరువాత నీదాసుల పరితాపము నీలేఖాముఖమున దెలుపుచుంటిమి అవధరింపుము.

సీ. గదివంక జూచిన ♦ ఘనుడు గురుండుండు
గదియంచు గడుబెంగ ♦ గల్గుచుండు
మంచంబునుం జూడ ♦ మాహాత్ము డిచ్చోట
శయనించు తావని ♦ జాలిగల్గు

కుర్చీని జూడంగ ♦ గోవిదుం డిందులో
నుండు వాడని తోచి ♦ గుండె చెదరు
మూలకు జూచిన ♦ మునికోలయుంచెడి
తావని ప్రాణంబు ♦ దద్దరిల్లు
దొడ్డికి నేగిన ♦ దోషదూరుడు తాన
మాడెడి చోటని ♦ యార్తిగలుగు
తిన్నెను జూచిన ♦ సన్నుతాంగుడు
ధావన జేయుట ♦ భావ మొదవు
వాకిట కేగిన ♦ ప్రభుని వస్త్రంబుల
నారవేయుట దోచి ♦ యాత్మ పగులు
గురువరా! పరమాత్మ ♦ సురనుతా! మమ్మెంత
గోడ్పింప నెంచితో ♦ యింక నీవు
త్రొక్కకుండగ నున్న ♦ దొక్కచోటును లేదు
ఇంట నల్మూల ♦ దిరిగినావు

తే. కుడువ, గూర్చున్న, గునికిన, ♦ నడచుచున్న
గురుని స్పృహగల్గి దుఃఖాన ♦ గుందవలసె
భక్తజనముల గ్రహపాటు ♦ ప్రభువరుడగు
గురుని యెడబాటు ధాత దా ♦ గూర్చు గీటు
మదికి బాణము వేటు యీ ♦ మహిని గాంచ
సుబ్బరాయ ని వ్రాసిన ♦ క్షోభవినుము.

శ్రీరామముద్రాక్షరశాల, రాజమండ్రి.

శ్రీ సద్గురు అయినపర్తి వేంకటసుబ్బారావు మహాత్ములచే రచింపఁబడి ప్రకటింపఁబడిన గ్రంథములు.

1. పంచరత్న రామాయణము
2. శ్రీ రాధాకృష్ణశతకము
3. నారీబోధని అను చిట్టితల్లిశతకము
4. నామగీతామృతము అను కీర్తనలు
5. రాధికేశ్వరశతకము

శ్రీ గురువుగారికి సమర్పింపఁబడిన గ్రంథములు.

1. కానుక
2. ప్రభుశతకము

ప్రభుశతకము వలయు శిష్యులు:— ఈక్రింది చిరునామాకు తపాలాఖర్చులు పంపిన బుక్‌పోస్టుద్వారా పొందఁగలరు.

మద్దూరి పాపారావుగారు,
శింగవరం.
రఘుదేవపురం పోస్టు.
వయా కొవ్వూరు, పశ్చిమగోదావరిజిల్లా.